## లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు : కలెక్టర్

ఖిలా వరంగల్, జూన్ 11: లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పీ ప్రావీణ్య హెచ్చరించారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రోపియట్ అథారిటీ సమావేశం నిర్వహించారు. అధికారులు జిల్లాలోని ప్రతి స్కానింగ్ సెంటర్‌ను తనిఖీ చేసి ఫొటోలు తీయాలన్నారు. అనుమానం ఉన్న సెంటర్లను గుర్తించి నిఘా పెట్టాలన్నారు. భ్రూణ హత్యలను నివారించి, జిల్లాలో బాలికల నిష్పత్తి పెరిగేలా చూడాలన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి బీవీ నిర్మలా గీతాంబ, డీసీపీ రవీందర్, అదనపు డీఎంహెచ్‌వో ప్రకాశ్, పీవో పద్మశ్రీ, మాస్ మీడియా అధికారి అనిల్, ఏసీపీ కిరణ్‌కుమార్, సీఐ బాబురావు పాల్గొన్నారు. అనంతరం అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేసినందుకు కలెక్టర్‌ను టీజీవో నేతలు కలిసి సత్కరించారు. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్మోహన్‌రావు డీసీవో సంజీవరెడ్డి, సీఈవో రాంరెడ్డి, టీజీవో ప్రధాన కార్యదర్శి ఫణికుమార్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఈగ వెంకటేశ్వర్లు, సురేశ్‌కుమార్, చంద్రశేఖర్, మాధవరెడ్డి, రాజ్‌కుమార్, నాగ నారాయణ పాల్గొన్నారు. కాగా, కలెక్టరేట్‌లో బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కింద విద్యార్థులను ఎంపిక చేశారు. అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి ఆధ్వర్యంలో డ్రా తీసి 1వ తరగతిలో 60 సీట్లు, 5వ తరగతిలో 62 సీట్లలో ప్రవేశాల కోసం విద్యార్థులను ఎంపిక చేశారు. అధికారి పీ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడిపై దాడి

గాయపడిన భోజ్యానాయక్

నల్లబెల్లి, జూన్ 11: భూ వివాదంలో బీఆర్ఎస్ నాయకుడిపై ప్రత్యర్థులు మారణాయుధాలతో దాడి చేసిన ఘటన మండలంలో జరిగింది. బాధితుడి కథనం ప్రకారం.. భూ వివాదంలో మూడుచెక్కలపల్లెకి చెందిన బీఆర్ఎస్ మాజీ గ్రామ అధ్యక్షుడు ధరావత్ భోజ్యానాయక్‌పై అదే గ్రామానికి చెందిన గుగులోత్ లక్ష్మణ్, గుగులోత్ వెంకన్న, గుగులోత్ సమ్మయ్య, గుగులోత్ అగ్గి, తేజావత్ బాలాజీ, మూడు యాకూబ్ మారణాయుధాలతో దాడి చేశారు. బాధితుడికి నర్సంపేటకు తరలించారు. భోజ్యానాయక్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.

## యువకుడిపై రౌడీషీట్

కాశీబుగ్గ, జూన్ 11: వరంగల్ రంగంపేటకు చెందిన బైరపాక వినయ్‌కుమార్‌పై మట్టెవాడ పీఎస్‌లో రౌడీషీట్ ఓపెన్ చేశారు. ఇతడిపై పలు పోలీస్‌స్టేషన్లలో చాలా కేసులు నమోదైనట్లు వరంగల్ ఏసీపీ నందిరామ్‌నాయక్ మంగళవారం తెలిపారు.

## 'భోజన' బిల్లులు వెంటనే చెల్లించాలి

హనుమకొండ, జూన్ 11: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ ముందు మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేల వేతనం ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గడ్డం లలిత, ప్రధాన కార్యదర్శి డీ రామ్మూర్తి, జక్కు రాజుగౌడ్, వీ సారంగపాణి, ఈ.రాము, వీ లక్ష్మి, ఓ ఇందిర పాల్గొన్నారు.

## తమిళ నాడు బృందం అధ్యయనం

వరంగల్, జూన్ 11 : నగరంలోని పలు ప్రాంతాల్లో తమిళనాడుకు చెందిన మున్సిపల్ అధికారుల బృందం మంగళవారం పర్యటించింది. పారిశుధ్య విధానాల అమలు తీరును అధ్యయనం చేశారు. అమ్మవారిపేటలోని మానవ మల వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్‌ను సందర్శించారు. మానవ మల వ్యర్థాల శుద్ధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేషన్‌లో మేయర్ గుండు సుధారాణిని అధికారుల బృందం కలిశారు. పారిశుధ్య వ్యవస్థలో అవలంబిస్తున్న కొత్త విధానాలను ఆమె వారికి వివరించారు. అధికారులను మేయర్ సన్మానించారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను కలిశారు. సీఎంహెచ్‌వో రాజేశ్, ఆస్కీ ప్రతినిధు లు రాజ్‌మోహన్, ఓంప్రకాశ్ ఉన్నారు.

పత్రికా ప్రకటన

తేది: 11-06-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నాకు యింటి అయిన శ్రీ కందికట్ల ప్రశాంత్, తండ్రి: లింగయ్య, వయస్సు: 32 సం॥రాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇం.నెం. 3-120, పెగడపెల్లి గ్రామం, హసన్‌పర్తి మండలం, హనుమకొండ జిల్లా గారి తరపున ఈ ప్రకటన ఇవ్వడమైనది. వరంగల్ జిల్లాలోని, సబ్-రిజిస్ట్రార్ హనుమకొండ పరిధిలోగల దేశాయిపేట రెవెన్యూ గ్రామం, వరంగల్ మండలం మరియు జిల్లా, ప్లాట్ నెం. 46 (పార్ట్), సర్వే నెం. 37లో విస్తీర్ణం 210.66 చ॥గ॥లు భూమిని అమ్ముటకుగాను తొగిటి దామోదర్, తండ్రి: సాంబయ్యగారు డాక్యుమెంట్ నెం. 5481/2013 ద్వారా కొనుగోలు చేసిన దిగువ షెడ్యూల్‌గల భూమిని నాకు అమ్మడమగా, తేది: 21-05-2024 రోజున బయాన అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. ఈ క్రింద షెడ్యూల్‌లో భూమి యొక్క హద్దులు మరియు సర్వే నెంబర్ కలదు. ఇట్టి భూమి ఒప్పందమునకు ఎవరైనా ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో, ఈ ప్రకటన వెలువడినరోజు నుండి 7 రోజులలోపు ఈ క్రింది ఉదహరించిన అడ్రస్‌కు తెలియజేయగలరు. లేనియెడల, ఏమైనా అభ్యంతరాలు లేని ఒప్పందం చేసుకొనగలరు. ఎటువంటి ఆక్షేపణలు చెల్లనిరవు.

షెడ్యూల్

వరంగల్ జిల్లాలోని, సబ్-రిజిస్ట్రార్ హనుమకొండ పరిధిలోగల దేశాయిపేట రెవెన్యూ గ్రామం, వరంగల్ మండలం మరియు జిల్లా, ప్లాట్ నెం. 46 (పార్ట్), సర్వే నెం. 37లో విస్తీర్ణం 210.66 చ॥గ॥లు భూమికి హద్దులు. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 47, పడమర: 30 ఫీట్ రోడ్, ఉత్తరం: 30 ఫీట్ రోడ్, దక్షిణం: వెండర్ యొక్క ప్లాట్ నెం. 46 (ప్లాట్).

Sd/- రామకిష్ణ కుమార్, అడ్వకేట్
ఆఫీస్: 1-25, ముదిగొండ గ్రామం, నెక్కొండ మండలం, వరంగల్ జిల్లా, సెల్ నెం. 9963963558.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సవరణ

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా తేది: 08-06-2024 నందు ప్రచురించబడిన కెనరా బ్యాంకుకు సంబంధించిన వేహికిల్ ఆక్షన్ సేల్ నోటీసు నందు 4వ నెంబరు పేరు సిహెచ్. అశోక్‌కుమార్ తండ్రి: సిహెచ్. రామకిషన్‌కు బదులుగా చిందాలియా అరుణ్, తండ్రి: సిహెచ్. రామకిషన్‌గా చదువుకోగలరు. యజమాని పేరు : చిందాలియా అరుణ్, తండ్రి: రామకిషన్
సం/- ఆథరైజ్‌డ్, కెనరా బాంక్

CHANGE OF NAME

★I, KOMANDLA DEVENDER REDDY, S/o. KOMANDLA YAKUB REDDY, M/o. KOMANDLA UPENDRA (New Name), previously KOMALLA DEVENDER, S/o. KOMALLA YAKAIAH, M/o. KOMALLA UPENDRA (Old Name), R/o. H.No. 11-12-613, Road No. 13B, "O" City, Warangal Dist.-506002, T.S., and solemnly declare.
NTW-17110

కావలెను

★HIV Prevention Programలో పని చేయుటకు అనుభవం గల Female GNM & ORWలు కావలెను. Send your Resume on or before 15/6/2024, rdmm.wgl@gmail.com, Cont: 9849688581, 9959711470.
NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

# నేటి నుంచి పాఠశాలలు షురూ

- 19 వరకు కొనసాగుతున్న 'బడిబాట'
- స్కూళ్లకు చేరిన పుస్తకాలు, యూనిఫామ్స్
- ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు

హనుమకొండ చౌరస్తాలో రద్దీగా ఉన్న బ్యాగుల షాపు

హనుమకొండ చౌరస్తా, జూన్ 11: జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు బుధవారం నుంచి పునఃప్రారంభం కానున్నాయి. ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రకటించగా మంగళవారం ముగియడంతో పిల్లలంతా బడిబాట పట్టనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఈనెల 6వ తేదీ నుంచి ప్రారంభించగా 19 వరకు నిర్వహించనున్నారు. బడిఈడు పిల్లలతో పాటు బడి బయట ఉన్న ఉన్నవారిని గుర్తించనున్నారు. వారి వయస్సుకు తగ్గ తరగతుల్లో చేర్పించి విద్యనందిస్తారు. మరోవైపు విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పిల్లలు, తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ఈ ఏడాది ప్రచారాన్ని వినూత్నంగా నిర్వహిస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో చేరితే ఏడాదికి ఒక్కో విద్యార్థికి రూ.50వేల నుంచి రూ.1.50లక్షల వరకు ఖర్చవుతోందని అధికారులు అంచనా వేశారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 304 ఉండగా, అందులో 13,827 మంది విద్యార్థులు, ప్రాథమికోన్నత పాఠశాలలు 60 ఉండగా 3,495 మంది విద్యార్థులు, ఉన్నత పాఠశాలలు 128 ఉండగా 15,568 మంది విద్యార్థులు ఉన్నట్లు విద్యాశాఖాధికారుల గణాంకాలు చెబుతున్నాయి.

### నోట్, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ సిద్ధం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పంపిణీ చేసేందుకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ సిద్ధం చేశారు. హనుమకొండలోని మర్కజీ పాఠశాలలో బుధవారం కలెక్టర్ సిక్తాపట్నాయక్, డీఈవో అబ్దుల్‌హై, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేయనున్నారు. 88శాతం పుస్తకాలు మాత్రమే ప్రభుత్వం నుంచి వచ్చాయని రెండు, మూడు రోజుల్లో మిగతావి వస్తాయని, 6 నుంచి 10వ తరగతి వరకు వంద శాతం యూనిఫామ్స్ వచ్చాయని డీఈవో తెలిపారు.

### కొనసాగుతున్న బదిలీలు, పదోన్నతులు

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతున్నది. మల్టీజోన్-1 పరిధిలో శనివారం నుంచి ఈనెల 22 వరకు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తవుతుంది. టెట్‌తో సంబంధం లేకుండానే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తున్నారు. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా చేపట్టాలని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. బదిలీలు, పదోన్నతుల తర్వాత కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత ఉండనుంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాకే అది తెలుస్తుంది. డీఎస్సీ-2024 నియామకాల ప్రక్రియ ఆలస్యమవుతుంది. సబ్జెక్టు టీచర్ల కొరత లేకుండా విద్యావలంటీర్లను నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

### స్కూళ్లకు చేరిన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్

శాయంపేట : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు స్థానిక ఎమ్మార్సీ నుంచి మంగళవారం పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్ సరఫరా అయ్యాయి. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ప్రకారం పాఠ్యపుస్తకాలు రాగా ఉపాధ్యాయులు, హెచ్ఎంలు తీసుకెళ్లారు. బుధవారం నుంచి పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతున్న నేపథ్యంలో పుస్తకాలు, నోట్‌బుక్స్ అందించారు. ఐకేపీ మహిళలు కుట్టిన విద్యార్థుల యూనిఫామ్స్ అందించారు. విద్యార్థులకు జత యూనిఫామ్ ఇస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం శ్రీధర్‌రెడ్డి చెప్పారు. సీఆర్‌పీలు అశోక్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజేశ్వర్ ఉన్నారు.

## 13న అవగాహన సదస్సు

ఖానాపురం, జూన్ 11: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 13న విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఏఈ సంపత్‌కుమార్ తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, వోల్టేజీ, మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, సర్వీస్ పేరు మార్పు, కేటగిరీ మార్పు, సర్వీస్ రద్దుకు సంబంధించిన ఫిర్యాదులను ఉదయం 10.30 నుంచి ఒంటిగంట వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు వియోగించుకోవాలని కోరారు.

వీవో సంఘాన్ని పరిశీలిస్తున్న అస్సాం రాష్ట్ర మహిళా సంఘాల ప్రతినిధుల బృందం

## అస్సాం రాష్ట్ర మహిళా సంఘాల ప్రతినిధుల సందర్శన

నర్సంపేట రూరల్, జూన్ 11: మండలంలోని రెండు గ్రామాల వీవో సంఘాలను మంగళవారం అస్సాం రాష్ట్ర మహిళా సంఘాల ప్రతినిధులు పరిశీలించారు. నాగుర్లపల్లి ప్రియదర్శిని, ముత్తోజిపేట ప్రగతి వీవో సంఘాలను వీరు పరిశీలించారు. ఎంసీఎల్ఎఫ్, ఈసీ మెంబర్స్, ఓబీఎస్ మెంబర్స్, యంగ్ ప్రొఫెషనల్స్ బృంద సభ్యులు చర్చించారు. సంఘం, సమావేశాల తీరు, బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, అప్పుల మంజూరు, ఆధార్ సీడింగ్, సామాజిక, ఆర్థిక, ఇతర ప్రభుత్వ పథకాలపై బృందం సభ్యులు మహిళలతో మాట్లాడారు. ఇక్కడి ఆచారవ్యవహారాలు బాగున్నాయంటూ కితాబిచ్చారు. ఏపీఎం కుందేళ్ల మహేందర్, సీసీలు శోభ, వనమ్మ, యాకూబ్, మహేందర్ పాల్గొన్నారు.

లెక్కింపును పర్యవేక్షిస్తున్న దేవాదాయశాఖ అధికారులు, గంగు ఉపేంద్రశర్మ

## వేయిస్తంభాల గుడి ఆదాయం రూ.9,59,591

హనుమకొండ చౌరస్తా, జూన్ 11: వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలోని ఆలయ నాట్యమంటపంలో నెలవారీ హుండీలు లెక్కించగా రూ.6,06,091, పూజా టికెట్ల ద్వారా రూ.3,53,500 మొత్తం రూ.9,59,591 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో కె.వెంకటయ్య తెలిపారు. దేవాదాయశాఖ పరిశీలకుడు సంజీవరెడ్డి, ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, దేవాదాయశాఖ సిబ్బంది గోధుమల ప్రేమ్‌కుమార్, ఎల్.రామకృష్ణ, బి.రజిత, వెంకటేశ్వర సేవా సమితి మహిళా సభ్యులు లెక్కించారు.


సీఎం రేవంత్‌ను సన్మానిస్తున్న మార్నేని

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మార్నేని రవీందర్‌రావు

సుబేదారి, జూన్ 11: డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తెలంగాణ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్‌గా నియామకమైన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానం చేశారు. ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## వ్యాపారుల ఆందోళన

మార్కెట్ కార్యాలయంలో గంట పాటు నిలిచిన విధులు

అధికారులతో వాగ్వాదం చేస్తున్న ప్రతినిధులు

కాశీబుగ్గ, జూన్ 11: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ఆందోళన చేశారు. మార్కెట్ కమిటీ అధికారులపై ఆరోపనలు చేస్తూ చాంబర్ ప్రతినిధులు, వ్యాపారులు పెద్ద ఎత్తున మార్కెట్ ప్రధాన కార్యాలయానికి చేరుకొని అధికారులను నిలదీశారు. మార్కెట్ కార్యదర్శి ధరావత్ రెడ్డినాయక్ అందుబాటులో లేకపోవడంతో గ్రేడ్-2 కార్యదర్శి రాము చాంబర్ ప్రతినిధులతో మాట్లాడి సముదాయించే ప్రయత్నం చేశారు. దీంతో సిబ్బంది విధులు గంటపాటు నిలిచిపోయాయి. కరానీ స్పైసెస్ మిర్చి వ్యాపారికి సంబంధించిన గుమస్తా మార్కెట్ కార్యాలయానికి వచ్చి ఎగుమతుల పర్మిట్ పుస్తకం ఇవ్వాలని కోరాడు. మార్కెట్ ఫీజు వివరాలతో కూడిన సరుకు నిల్వ వివరాలు ఇస్తేనే పుస్తకం ఇస్తామని అధికారులు తెలిపారు. దీంతో కరానీ స్పైసెస్ యజమానితోపాటు చాంబర్ అధ్యక్ష కార్యదర్శులు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, వేద ప్రకాశ్, మరికొందరు వ్యాపారులు కార్యాలయానికి వచ్చి అధికారులతో వాగ్వాదం చేశారు. మార్కెట్ ఫీజు కట్టినా కావాలనే సిబ్బంది వ్యాపారులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. పోలీసులు రంగప్రవేశం చేసి గొడవ సద్దుమణిగేలా చేశారు.

## నేడు మంత్రి సురేఖ సమీక్ష

వరంగల్, జూన్ 11 : వరంగల్ నగరాభివృద్ధిపై దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో బుధవారం మధ్యాహ్నం అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. వర్షాకాలం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలు, వరద ముంపు నివారణ, నగరంలోని ప్రధాన నాలాల పూడికతీత పనులు, మొక్కలు నాటడం, నగరంలోని అభివృద్ధి పనుల పురోగతి, అసంపూర్తి పనులు, ప్రారంభించని పనులపై సమీక్షించనున్నారు.

## లలితా రెస్టారెంట్‌లో తనిఖీ

పరకాల, జూన్ 11: మండలంలోని కామారెడ్డిపల్లి శివారులోని లలితా రెస్టారెంట్‌ను మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ మంగళవారం ఎంపీడీవో పెద్ది ఆంజనేయులుతో కలిసి తనిఖీ చేశారు. తనిఖీలో ఎంపీవో భాస్కర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

## 'ఉపాధి' పనులపై సామాజిక తనిఖీ

సామాజిక తనిఖీ సమావేశంలో డీఆర్డీవో కౌసల్యాదేవి

గీసుగొండ, జూన్ 11: మండలంలో 2023-2024 సంవత్సరంలో రూ.కోటీ 73లక్షల 86 వేల 951తో చేపట్టిన ఉపాధిహామీ పనులపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. డీఆర్డీవో కౌసల్యాదేవి హాజరై ఏడాది పాటు జరిగిన పనుల్లో కూలీలకు రూ.1,60,72,725 వేతనాల ద్వారా అందించామని, రూ.13,14, 226తో మెటీరియల్స్ కొనుగోలు చేసినట్లు అధికారులు వివరించారు. ఎంపీడీవో కృష్ణవేణి, ఎంపీపీ బీమగాని సౌజన్య, ఎంపీటీసీలు బేతినేని వీరరావు, కాయిత భిక్షపతి, జిల్లా విజిలెన్స్ అధికారులు మాధవి, భిక్షపతి, క్వాలిటీ కంట్రోల్ అధికారులు హరీశ్, సుధాకర్, ఏపీవో చంద్రకాంత్, ఫారెస్ట్ ఎఫ్‌బీవో సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తాన్ని వినియోగించుకోవాలి

- చేపలు, పాడిపశువుల పెంపకం చేపట్టాలి : వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య
- మేలైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి : హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

నర్సంపేట, జూన్ 11: రైతునేస్తం కార్యక్రమాన్ని అన్నదాతలు వినియోగించుకోవాలని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మంగళవారం రైతునేస్తంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నర్సంపేట పట్టణంలోని రైతు వేదికలో కలెక్టర్ పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు, ఆవిష్కరణలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని ఏవోలు, ఏఈవోలకు సూచించారు. ఇందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రైతులు వ్యవసాయంతోపాటు అనుబంధంగా చేపలు, పాడిపశువుల పెంపకం చేపట్టాలని కోరారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులు నూతన పద్ధతులు అవలంబించాలన్నారు. రైతునేస్తంలో శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొంటారని, వారు ఇచ్చే సలహాలు, సూచనలు పాటించాలని అన్నదాతలను ప్రావీణ్య కోరారు.

### విత్తనాలు, ఎరువుల షాపుల తనిఖీ

నర్సంపేట పట్టణంలో విత్తన, ఎరువుల షాపులను కలెక్టర్ ప్రావీణ్య తనిఖీ చేశారు. అనంతరం రామాలయం వీధి పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానంపై రైతుల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. జిల్లాలోని రైతులకు విత్తనాలు, పురుగుల మందులు, ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా రూ. 24 కోట్లతో సుమారు 556 ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. కొన్ని పూర్తి కాగా, మరికొన్ని తుది దశలో ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, జేడీఏ ఉషాదయాళ్, ఏడీఏ, ఏవోలు, ఏఈవోలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సెక్రోరియల్ ఆఫీసర్ సుధీర్ పాల్గొన్నారు.

### గడువులోగా పనులు పూర్తి చేయాలి

నర్సంపేట రూరల్ : నర్సంపేట జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలల నిర్మాణ పనుల్లో వేగం పెంచి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. సర్వాపురం శివారులో నిర్మాణంలో ఉన్న 250 పడకల జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. 80 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన సివిల్ పనుల్లో వేగం పెంచి జూలై 15లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట కళాశాల ప్రిన్సిపాల్ కిషన్, వైద్యాధికారులు ఉన్నారు.

### పలివేల్పులలో..

హసన్‌పర్తి : రైతులు మేలైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. భీమారం పలివేల్పుల లోని రైతు వేదికలో ఆమె రైతునేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ ఉద్దేశాలను క్షేత్రస్థాయిలో రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు దామోదర్‌రెడ్డి, జిల్లా అధికారి రవిందర్‌సింగ్ పాల్గొన్నారు.

నర్సంపేటలో విత్తనషాపులో తనిఖీ చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

హసన్‌పర్తి : పలివేల్పులలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

## ముంపు నివారణకు చర్యలు చేపట్టాలి

నాలా మ్యాప్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్/గిర్మాజీపేట, జూన్ 11 : వరద ముంపు నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని రామకృష్ణకాలనీ, ఎస్‌బీహెచ్ బ్యాంక్ కాలనీ, ప్రగతినగర్, సమ్మయ్యనగర్, నయీంనగర్ నాలా, బొక్కలగడ్డ, హనుమకొండ బస్ స్టేషన్ రోడ్ ప్రాంతాలు, రామన్నపేట 12 మోరీలు, ఎన్టీఆర్ కాలనీ, సంతోషిమాతా కాలనీ, బీఆర్‌నగర్, డీకే నగర్, కడిపికొండ, గరీబ్‌నగర్, మైసయ్యనగర్, గాంధీనగర్ ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులపై అధికారులకు సూచనలు చేశారు. ఎస్ఈ కృష్ణారావు, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాసరెడ్డి, సానిటరి సూపర్‌వైజర్లు సాంబయ్య, నరేందర్ పాల్గొన్నారు. అలాగే, వరంగల్ 28వ డివిజన్ లోతట్టు ప్రాంతాలు సాయినగర్, బృందావన, సంతోషిమాత, ఎన్‌టీఆర్ నగర్ కాలనీలను కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికుడు, భద్రకాళీ